# అభివృద్ధే అభిమతం



హన్వాడ : ఎన్నికల ప్రచారం పాల్గొన్న ప్రజలు

- హైదరాబాద్‌కు దీటుగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దాం
- గడిచిన పదేండ్లల్లో జరిగిన ప్రగతిని గమనించాలి
- ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను పట్టించుకోవద్దు
- బంగారు భవిష్యత్ కోసం బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

జిల్లా కేంద్రంలో మ్యానిఫెస్టో అందించి ప్రచారం చేస్తున్న మంత్రి



వాకర్స్‌తో కరాచలనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 15 : ప్రజల ఆదరాభిమానాలతో సాధ్యమైనంత వరకు అభివృద్ధి చేస్తున్నామని, మరోసారి ఆదరిస్తే మరింత ప్రగతి సాధిస్తామని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 46వ వార్డులోని మొన్నప్పగుట్ట, ఝాన్సీనగర్, 47వార్డులో కిద్వాయిపేట, వివేకానంద నగర్ కాలనీల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి చేసిన మీకే మా ఓటు వేస్తామని ప్రజలు స్పష్టం చేశారు. అనంతరం మంత్రి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి వివరిస్తూ మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కిద్వాయిపేటలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామన్నారు. సూపర్‌స్పెషాలిటీ దవాఖానతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అభివృద్ధి మా మతమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో దాడులు చేసే వారు ఉన్నారని, ప్రతిఒక్కరూ గమనించాలని కోరారు. చెప్పిందే కాదు చెప్పని పనులను కూడా ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మహబూబ్‌నగర్ 2014 సంవత్సరానికి ముందు, తర్వాత ఒకసారి మనస్సుపెట్టి అలోచించి ప్రజలు చూడాలన్నారు. మంత్రిగా రోజుకు కేవలం నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయేవాడినని, ఎప్పుడు ఎవరికీ ఆపద వచ్చినా అర్ధరాత్రి దవాఖానకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వైద్య సదుపాయాలను అందించి కాపాడుకోవడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్‌ను దశదిశలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఓటుతో మీకు ఐదేండ్లపాటు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, కౌన్సిలర్ గోవింద్, నాయకులు బాలస్వామి, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమనులు ఉన్నారు.

**అభివృద్ధిని గమనించాలి..**

పాలమూరు, నవంబర్ 15 : పదేండ్లలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మొట్టుగడ్డలోని డైట్ కళాశాలలో బుధవారం మంత్రి మార్నింగ్ వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రికి వాకర్స్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గడిచిన పదేండ్లలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని గమనించి ఓటు వేయాలని కోరారు. దేశంలోనే అతిపెద్ద ఎనర్జీ పార్కు దివిటిపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. జేఎన్టీయూ, దివిటిపల్లి వరకు హైవేతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్ రోజా వెంకటేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు.

**హన్వాడ మండలంలో ప్రచారం..**

హన్వాడ, నవంబర్ 15 : మండలంలోని కిష్టంపల్లి, గొండ్యాల, కిష్టంపల్లి గేటు తండా, ఎర్రగట్టుతండా గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, రామణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కారుణాకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మి, సర్పంచులు సరస్వతి, లక్ష్మి, అచ్చానాయక్, వెంకటయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీలు శేఖర్, సోనిబాయి పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన బీఆర్ఎస్

- అన్ని వర్గాల జనాలకు చేతినిండా పనులు
- బతుకుదెరువు ఇచ్చిన ప్రభుత్వానికి అండగా నిలవాలి
- రైతు పాలన కావాలా.. రాక్షస పాలన కావాలా..?
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మంత్రి ప్రచారానికి హాజరైన జనం

మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 15 : నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కేసీఆర్ రైతు పాలన కావాలా.. కాంగ్రెస్ పార్టీ నాయకుల రాక్షస పాలన కావాలా అని వ్యవసాయశాఖ మంత్రి, వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గం, అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి, కన్మనూరు, పెద్దముగనల్‌చేడ్, చిన్నమునగల్‌చేడ్ తదితర గ్రామాల్లో మంత్రి సింగిరెడ్డి నరింజన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డికి ఆయా గ్రామాల్లో అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, పెద్దమందడి మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం ఫలికారు. మంత్రిని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదని, ఆ పార్టీ నాయకత్వం మన పార్టీలో ఉన్న వారిని ఆ పార్టీలో చేర్పించుకొని ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్లు ఇచ్చినట్లు చెప్పారు. వారి మాయమాటలు నమ్మి ప్రజలు, నాయకులు మోసపోవద్దని కోరారు. మళ్లీ గెలిచేది బీర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, సీఎంగా కేసీఆర్ అవుతారన్నారు. మన పల్లెలను మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. తెలంగాణలో పేదరికమే లేకుండా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో తన సంకల్పం ఇంకా నెరవేరలేదన్నారు. ప్రణాళికాబద్ధంగా చేస్తున్న పరిపాలనతో అందరూ బాగుండాలన్నదే కేసీఆర్ సంకల్పమన్నారు. ఈసారి గెలిపొందిన తర్వాత ఉన్న పథకాలను పెంచుకోవడంతోపాటు, మరిన్ని మంచి పథకాలు అమలు చేస్తారని తెలిపారు. అభివృద్ధి కూడా రెట్టింపులో ఉంటుందన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. 55ఏండ్లు పాలించి తెలంగాణకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. స్వరాష్ట్రంలో పదేండ్లలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి..ఖబడ్దార్

- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓపిక పడుతున్నాం
- కాంగ్రెస్‌కు కొడంగల్‌లో ఓటమి ఖాయం
- సర్జఖాన్‌పేట్ దాడిని ఖండిస్తున్నాం
- మా జోలికి వస్తే ఊరుకునేది లేదు..
- భూగర్భ శాఖ మంత్రి మహేందర్ రెడ్డి



కోస్గిలో కుంద్రు విజయ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

కోస్గి , నవంబర్ 15 : రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని, ఇలాగే వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని గనుల, భూగర్భశాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మాదిరిగా రౌడీలా వ్యవహరించలేమని, ప్రజాస్వామ్యాని కాపాడేందుకు ఓపికతో ఉన్నామన్నారు. సర్జఖాన్‌పేట్‌లో మంగళవారం సోమశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు ప్రచారానికి వస్తే రేవంత్‌రెడ్డి కిరాయి గుండాలతో మూడు రోజుల నుంచి గస్తీ నిర్వహించి పథకం ప్రకారం దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఓటమి భయంతో ప్రశాంతంగా ఉన్న ప్రాంతాన్ని అలజడులు సృష్టించడం సరికదన్నారు. కొడంగల్‌లో నిర్వహించిన కేటీఆర్ రోడ్ షోకు వచ్చిన జనాన్ని చూసి ఇలా దాడులకు పాల్పడుతున్నారని, మా జోలికి వస్తే ఊరుకోమని స్పష్టంచేశారు. నియోజకర్గంలో ఉన్న ప్రజలు ఐదేండ్లుగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో ఆనందంగా ఉన్నారని, ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయవద్దన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ వచ్చేది లేదన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుమాటులో ఉండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలు కోస్గికి చెందిన విజయ్‌కుమార్, సంపల్లి మైబులను మంత్రి పరామర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయొద్దీన్ మాట్లాడుతూ.. అప్రజాస్వామికంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఇన్‌చార్జి కృష్ణారావు, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, కౌన్సిలర్లు శ్రీను, జనార్దన్‌రెడ్డి, నాయకులు మాధుసూదన్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, వరప్రసాద్, నటరాజ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
ప్రపంచ మధు మేహ దినోత్సవం - World Diabetes Day
ఉచిత మధు మేహ వైద్య శిబిరం - Free Diabetic Health Camp
16-11-2023 గురువారం, ఉ॥ 9.00 am నుండి సా॥ 4.00 pm, వరకు
SVS హాస్పిటల్‌లో ఉచిత మధు మేహ వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది. ఈ వైద్య శిబిరంలో మెడిసిన్, సర్జరీ, ఆర్థోపెడిక్స్, నెఫ్రోలజీ, న్యూరాలజీ మరియు కంటి వైద్య విభాగాల డాక్టర్లతో పాటు న్యూట్రిషన్ విభాగ స్పెషలిస్ట్ లు కూడా వైద్య సేవలకు, సలహాలకు, సూచనలకు అందుబాటులో ఉంటారు. ఉచిత డాక్టర్ సంప్రదింపులతో పాటు క్రింద తెలుపబడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును.
• FBS • PPBS • GRBS • ECG • Micro Albumin
• Fundus Examination • Serum Creatinine
గమనిక: అవసరమున్న వారికి క్రింది పరీక్షలు తక్కువ రేటుకే చేయబడును.

| | | |
|---|---|---|
| Dopler (Single Limb) | ~~Rs.800/-~~ | Rs.400/- |
| Dopler (Both Limbs) | ~~Rs.1600/-~~ | Rs.800/- |
| Dexa Scan | ~~Rs.3000/-~~ | Rs.900/- |

వివరాలకు 7893888529 / 6303444232 నంబర్ల పై సంప్రదించగలరు.
Dept of General Medicine & Dept of Nutrition